# విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
14-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 164

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## నిరాడంబరంగా సేవాతీర్థ్ ప్రారంభోత్సవం

'కర్తవ్యభవన్'బ్లాకులూ ఆరంభం

కొత్త అధ్యాయానికి చిహ్నంగా రూ.100 నాణెం విడుదల

కొత్త పీఎంఓలో పలు కీలక నిర్ణయాలపై మోదీ సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి13: న్యూఢిల్లీలోని బ్రిటిష్ కాలం నుంచి ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ)గా ఉన్న సౌత్ బ్లాక్ కొత్త చిరునామా 'సేవాతీర్థ్'కు మారింది. ఆధునికహంగులతో నిర్మించిన పీఎంఓతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ సేవాతీర్థ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. దేశ రాజధానిగా న్యూఢిల్లీ 1931 ఫిబ్రవరి 13న అధికారికంగా

– మిగతా 2వ పేజీలో



## అమెరికా ఒప్పందంపై దేశవ్యాప్త ఉద్యమం!

రైతు సంఘాలతో రాహుల్ భేటీ..

అన్నదాతలు, రైతు కూలీల జీవనోపాధిపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ రైతు సంఘాల నేతలతో సమావేశమయ్యారు. శుక్రవారం పార్లమెంటు భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు

– మిగతా 2వ పేజీలో

## మున్సిపల్ ఎన్నికల్లో
# అధికార పార్టీ జోరు

### 66 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లలో విజయం



**కాంగ్రెస్ ఫుల్ జోష్**

అంచనాలకు తగిన ఫలితాలతో నేతల్లో ఉత్సాహం

పార్టీ పనితీరు, 'సంక్షేమం' మంచి ఫలితాన్నిచ్చాయనే అభిప్రాయం

ఢిల్లీ నుంచి ఎప్పటికప్పుడు ఆరా తీసిన సీఎం

-2లో

పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. మొత్తం 66 మున్సిపాలిటీలు, రామగుండం, నల్లగొండ, మంచిర్యాల కార్పొరేషన్లలో విజయకేతనం ఎగురవేసింది.

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, పాలమూరు జిల్లాల్లో మెరుగైన ఫలితాలు

-2లో

2,995 వార్డులు, డివిజన్లకు గాను 1,530కి పైగా స్థానాల్లో గెలుపు

మెదక్‌తో పాటు హైదరాబాద్ శివార్లలో బీఆర్ఎస్ దూకుడు

13 పురపాలికలు, 781 వార్డులు,డివిజన్లలో గెలుపొందిన గులాబీ పార్టీ

కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీకి మెజారిటీ

రాష్ట్రవ్యాప్తంగా 36 మున్సిపాలిటీలతో పాటు 4 కార్పొరేషన్లలో హంగ్



### 90 శాతం గెలవకుంటే..
## అదో గెలుపా?

అధికారంలో ఉండి.. ఆ మాత్రం గెలవకపోతే ఎలా?: కేటీఆర్

ప్రధాన ప్రతిపక్షంగా మేం సఫలమయ్యాం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : అధికారంలో ఉన్న పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం 80–90 శాతం స్థానాలు గెలవకపోతే అది గెలుపు ఎలా అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గతంలో మునిసిపల్ ఎన్నికలు జరిగితే మొత్తం 130 మేయర్లు, చైర్ పర్సన్లకు బీఆర్ఎస్ పార్టీ 122 స్థానాలు గెలిచిందని గుర్తు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సఫలమైందని తెలిపారు. శుక్రవారం మునిసిపల్ ఎన్నికల ఫలితాల

# లక్షల మంది కార్యకర్తల శ్రమ ఫలితమిది

### మున్సిపల్ ఫలితాలపై సీఎం రేవంత్‌రెడ్డి

ఫిబ్రవరి 13

'రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ విజయం లక్షల మంది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం. పార్టీపై వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద-మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచస్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఓటర్లు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ.. భవిష్యత్తులో ప్రతి మున్సిపాలిటీ,



### కరీంనగర్ కార్పొరేషన్‌పై
# కాషాయ జెండా

**హైదరాబాద్ బల్దియాపై సైతం కాషాయ జెండా ఎగుర వేస్తాం**

ఒవైసీ ఆనందం కోసమే జీహెచ్ఎంసీ ముక్కలు

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బండి సంజయ్

బీజేపీ విజయంతో కరీంనగర్ అంతటా కాషాయ శ్రేణుల సంబురాలు

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసి, ఓటుకు 7 వేలు ఇచినా, బీజేపీ అభ్యర్థులు నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసినా వారి పాచిక పారలేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.





-2లో

### మునిసిపల్ ఎన్నికల్లో
# బలపడ్డాం

రెండు కార్పొరేషన్లు, ఐదు మునిసిపాలిటీలు మావే

ఎన్నికలకు ముందు బొనాంజా.. ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000

హంగ్ ఉంటే.. ఎవరికీ మద్దతివ్వం: రాంచందర్‌రావు

### టీవీకే ఎవరితోనూ
# పొత్తు పెట్టుకోదు

పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పష్టీకరణ

డీఎంకే ఉచిత పథకాలు, వరాలపై కౌంటర్

సీఎంకు ఎన్నికలప్పుడే హామీలు గుర్తొస్తాయి అని ఎద్దేవా

-2లో

తాత్కాలిక ప్రయోజనాల కంటే శాశ్వత అభివృద్ధి ముఖ్యం



# అమెరికా ఒప్పందంపై దేశవ్యాప్త ఉద్యమం!

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆయన్ను కలిసిన రైతు సంఘాల నేతల్లో సుఖ్‌పాల్ ఎస్.ఖైరా (ఆలిండియా కిసాన్ కాంగ్రెస్), అశోక్ బల్హారా (భారతీయ కిసాన్ మజ్దూర్ యూనియన్, హరియాణా), బల్దేవ్ ఎస్.జీరా (బీకేయూ క్రాంతికారి), ఆర్.నందకుమార్ (ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ఫ్రంట్), అమర్‌జిత్ మోహ్రీ (బీకేయూ షహీద్ భగత్‌సింగ్), గురనీత్ ఎస్.మంగత్ (కిసాన్ మజ్దూర్ మోర్చా-ఇండియా), హమీద్ మాలిక్ (జేకే జమీందారా ఫోరమ్) తదితరులు ఉన్నారని తెలిపింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని అమ్మేస్తున్నారని రాహుల్ 'ఎక్స్'లో విమర్శించారు. తనపై ఎఫ్ఐఆర్ నమోదుచేసినా సభాహక్కుల తీర్మానం తెచ్చినా.. తాను రైతుల పక్షానే ఉంటానని స్పష్టం చేశారు. ఒప్పందానికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వంపై తాను చేసిన విమర్శల వీడియోను ఈ సందర్భంగా పోస్టు చేశారు. 'రైతుల జీవనోపాధిని దెబ్బతీసి.. దేశ ఆహార భద్రతకు ముప్పు తెచ్చే ఏ ఒప్పందమైనా రైతు వ్యతిరేకమే. అన్నదాతల ప్రయోజనాలపై మోదీ సర్కారు రాజీపడేందుకు అనుమతించం' అని తేల్చిచెప్పారు.

# నిరాడంబరంగా సేవాతీర్థ్ ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటై 95 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆ ధునికత, సమర్థత, పారదర్శకత లక్ష్యంగా నిర్మించిన ఈ సముదాయం భారత పరిపాలనా వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి శ్రీకా రం చుట్టింది. ఈ క్షణాన్ని గుర్తుచేసుకునేందుకు, ప్రధానమంత్రి ఈ సందర్భంగా రూ. 100 స్మారక నాణేన్ని కూడా విడుదల చేశా రు. ఈ సముదాయం గోడపై 'నాగరికో దేవో భవ' (ప్రజలే దేవుళ్లు) అనే నినాదాన్ని పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వా త పీఎంఓ వేరేచోటుకు మారడం ఇదే మొదటిసారి. సేవాతీర్థ్‌తోపాటు కీలక మంత్రిత్వ శాఖల కోసం నిర్మించిన 'కర్తవ్య భవన్' 1, 2 బ్లాకులను కూడా ప్రధాని ప్రారంభించారు. కొత్త కార్యాలయంలో అడుగుపెట్టిన వెంటనే ప్రధాని పలు కీలక నిర్ణయాలపై సంతకాలు చేశారు. ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించే 'పీఎం రాహత్' పథకానికి ఆమోదం తెలిపారు. మహిళా సంఘాల సభ్యులను లక్షాధికారులుగా మార్చే 'లఖ్‌పతి దీదీ' పథకం లక్ష్యాన్ని 3 కోట్ల నుంచి 6 కోట్లకు పెంచారు. 2029 మార్చి నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్ణయించారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాల నిధిని లక్ష కోట్ల నుంచి రెండు లక్షల కోట్లకు పెంచుతూ ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు రూ.10 వేల కోట్లతో 'స్టార్టప్ ఇండియా 2.0' నిధికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పాత భవనాల్లో విడివిడిగా ఉన్న ప్రధానమంత్రి కార్యాలయం, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్, క్యాబినెట్ సెక్రటేరియట్ ఇకపై ఈ కొత్త సముదాయం నుంచే పనిచేస్తాయి. ఈ నూతన భవనాలు పర్యావరణ హితంగా 4-స్టార్ గృహ (జీఆర్ఐహెచ్ఏ) ప్రమాణాలతో నిర్మించారు.

## లక్షల మంది కార్యకర్తల శ్రమ ఫలితమిది

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి ప్రియాంకాగాంధీ హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా.. ఎన్నికల ఫలితాల గురించి వివరించగా ఆమె అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నందున కాంగ్రెస్‌కు ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంకాగాంధీకి సీఎం వివరించారు. ఈ సమావేశం తర్వాత ఆయన హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు.

## 90 శాతం గెలవకుంటే.. అదో గెలుపా?

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా రెండుమూడేళ్లు కొనసాగే అవకాశం ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు అధికార పార్టీకే అనుకూలంగా వస్తాయని అన్నారు. అలాంటి స్థానిక ఎన్నికల్లో గెలిచి తమకు తిరుగులేదన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 'నిజంగా నీ ప్రభుత్వంపైనీకు అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి.. ఆ 10 చోట్ల మీరు గెలిస్తే నిజంగానే దానిని ఒక ఇండికేటర్‌గా పరిగణిద్దాం' అని సీఎంకు సవాల్ విసిరారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్, కేసీఆర్ లాంటి నేతలే ఎన్నికల్లో ఓడిపోయారని, మునిసిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థులు అధైర్యపడవద్దని సూచించారు. నేనే రాజు, నేనే మంత్రి అని విర్రవీగుతున్న సీఎం రేవంత్‌రెడ్డి లాంటి వాళ్లు కూడా ఎందరో వచ్చారు, పోయారని.. ఎవరూ శాశ్వతం కాద ని వ్యాఖ్యానించారు. ప్రజా చైతన్యాన్ని తక్కువ అంచనా వేసిన నేతలెవరైనా గాలికి పోతారని అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోవాలని చూశారని ఆరోపించారు.

## టీవీకే ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు

(మొదటి పేజీ తరువాయి)

చెన్నై, ఫిబ్రవరి 13: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కజగం (టీవీకే) ఒం టరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పష్టం చేశారు. తమ పార్టీ సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ఆ యన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు ను కోరుకుంటున్నారని, తన 'విజిల్' గుర్తుకే ఓటర్లు మద్దతు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులోని సేలంలో శుక్రవా రం జరిగిన టీవీకే బహిరంగ సభలో అ ధికార డీఎంకే ప్రభుత్వంపై విజయ్ ఘాటు వి మర్శలు చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ జోరు

ఫిబ్రవరి 13

పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. మొత్తం 66 మున్సిపాలిటీలు, రామగుండం, నల్లగొండ, మంచిర్యాల కార్పొరేషన్లలో విజయకేతనం ఎగురవేసింది. మరో ఐదారు మున్సిపాలిటీలు, మరో కార్పొరేషన్‌ను కూడా దక్కించుకునే దిశగా పావులు కదుపుతోంది. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది. ఆ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా 13 పురపాలికల్లో విజయం సాధించింది. బీజేపీ, ఎంఐఎం విషయానికి వస్తే ఏ ఒక్క మున్సిపాలిటీలోనూ పూర్తి స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. అయితే కరీంనగర్ కార్పొరేషన్‌లో మంచి ఫలితాలు సాధించిన కమలం పార్టీ.. పీఠాన్ని సొంతంగా కైవసం చేసుకోవడంలో వెనుకబడింది. ఇక దాదాపు 36 మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. ఎంఐఎం, సీపీఐ, సీపీఎం అభ్యర్థులతో పాటు స్వతంత్రులు పలు వార్డు స్థానాల్లో విజయం సాధించారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌తో తలపడిన సీపీఐ ఆ పార్టీకి దీటుగా విజయాలను సాధించినా మ్యాజిక్ ఫిగర్‌ను మాత్రం దక్కించుకోలేకపోయింది. ఇక అనూహ్యంగా గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) బలపర్చిన తెలంగాణ జాగృతి అభ్యర్థులు ఎక్కువ చోట్ల గెలుపొందడం గమనార్హం.

**51 శాతం స్థానాల్లో స్పష్టమైన మెజారిటీ**

మున్సిపాలిలు, కార్పొరేషన్ల పరిధిలోని వార్డులు, డివిజన్ల వారీగా చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా సగం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే విజయం సాధించింది. మొత్తం 2,996కు గాను 2,995 వార్డులు, డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో (మక్తల్‌లో అభ్యర్థి చనిపోవడంతో అక్కడ ఎన్నిక నిర్వహించలేదు) ఆ పార్టీకి 1,538 స్థానాలు లభించాయి. అంటే దాదాపు 51 శాతం వార్డులు, డివిజన్లలో అధికార పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో (2020) కేవలం 580 వార్డులు, డివిజన్లను మాత్రమే గెలుచుకున్న కాంగ్రెస్.. గతం కంటే ఏకంగా 900కు పైగా స్థానాలను అదనంగా దక్కించుకుంది. బీఆర్ఎస్ విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ 781 డివిజన్లు, వార్డుల్లో విజయం సాధించింది. అంటే మొత్తం వార్డులు, డివిజన్లలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి 26 శాతం స్థానాలు లభించాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో 1,767 స్థానాల్లో గెలుపొందిన గులాబీ పార్టీ ఈ ఎన్నికల్లో దాదాపు 1,000 స్థానాలను కోల్పోవడం గమనార్హం. అయితే రెండు సందర్భాల్లోనూ అధికార పార్టీలే మెరుగైన ఫలితాలు సాధించడం కూడా గమనించ వలసిన విషయం. ఇక బీజేపీకి గత ఎన్నికల్లో 311 చోట్ల విజయం సాధించగా, ఈసారి ఆ పార్టీకి 3335 స్థానాలు దక్కాయి. అంటే మొత్తం వార్డులు, డివిజన్లలో 11.3 శాతం గెలుపొందింది. మరోవైపు సీపీఐ, సీపీఎం, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు, స్వతంత్రులు కలిపి 331 (11.3 శాతం) చోట్ల విజయం సాధించారు. అయితే గత ఎన్నికలతో పోలిస్తే సీపీఎం, ఎంఐఎం స్థానాలు గణనీయంగా తగ్గిపోవడం గమనార్హం.

**రెండుచోట్ల మినహా కాంగ్రెస్ జోరు**

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ మంచి ఫలితాలను సాధించింది. ఉమ్మడి ఖమ్మంలోని అన్ని మున్సిపాలిటీలనూ స్వీప్ చేయగా, నల్లగొండలో కేవలం ఒక్క మున్సిపాలిటీ మినహా 16 చోట్ల విజయ కేతనం ఎగురవేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మెజార్టీ స్థానాలు, కరీంనగర్ కార్పొరేషన్ మినహా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్‌ను దక్కించుకోగలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లోనూ మెరుగైన ఫలితాలే సాధించినప్పటికీ ఉమ్మడి మెదక్‌లో కొంత డీలా పడింది. ఆ తర్వాత హైదరాబాద్ శివార్లలోని మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల మున్సిపాలిటీల్లోనూ కొంత వెనుకబడింది.

**ఇక్కడ గులాబీ పరిమళం**

ఉమ్మడి మెదక్, హైదరాబాద్ శివార్లలో బీఆర్ఎస్‌కు సానుకూల ఫలితాలు రావడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆ పార్టీకి ఈ రెండు చోట్లనే ఎక్కువ స్థానాలు రాగా, 26 నెలల తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ కొంచెం అటూ ఇటుగా అవే ఫలితాలు వచ్చాయి. అయితే అప్పటి ఎన్నికల తరహాలోనే గ్రామీణ తెలంగాణ జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ఫలితాలు రావడం గమనార్హం. కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు నారాయణపేట, నిర్మల్, ఖానాపూర్, కాగజ్‌నగర్ తదితర మున్సిపాలిటీలు, నిజామాబాద్, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లలో ఆ పార్టీకి చెప్పుకోదగిన స్థానాలు లభించాయి. కమలం పార్టీ విషయానికొస్తే ఈ ఎన్నికకల్లో నామమాత్రపు ప్రభావాన్ని మాత్రమే చూపగలిగింది. కొన్ని చోట్ల పార్టీ ఎమ్మెల్యేలున్నప్పటికీ ఓటమి చవి చూడాల్సి వచి?చింది. వార్డుల వారీగా వచి?చన సంఖ్యలో గతంతో పోల్చుకుంటే పెద్దగా మార్పు లేకపోవడం, పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలపడుతుందనే సంకేతాలు కరీంనగర్, నిజామాబాద్ మినహా పురపాలికల్లో పెద్దగా కనిపించకపోవడం గమనార్హం.

**40 చోట్ల హంగ్!**

గతంలో ఎన్నడూ లేని విధంగా 36 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. అంటే వీటిల్లో సొంతంగా ఎవరూ మేయర్, చైర్‌పర్సన్‌లను దక్కించుకునే అవకాశం లేదు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో మ్యాజిక్ ఫిగర్‌కు 31 డివిజన్లు అవసరం కాగా, సీపీఐ, కాంగ్రెస్‌లకు చెరి 22 స్థానాలు మాత్రమే లభించాయి. ఇక నిజామాబాద్‌లో కూడా మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన 31 స్థానాల కంటే మూడు స్థానాలు వెనుకబడిన బీజేపీ 28 స్థానాలు దక్కించుకుంది. ఇక్కడ ఎంఐఎం (13), కాంగ్రెస్ (18)లకు కలిపి మ్యాజిక్ ఫిగర్ లభించడం గమనార్హం.

**కార్పొరేషన్లలో ఇలా..**

నల్లగొండ, మంచిర్యాల, రామగుండం, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా 3 కార్పొరేషన్లలో కాంగ్రెస్ విజయం సాధించింది. నల్లగొండ, మంచిర్యాల, రామగుండం కార్పొరేషన్లలో మ్యాజిక్ ఫిగర్ సాధించిన ఆ పార్టీ అక్కడ మేయర్ పీఠం దక్కించుకోవడం ఖాయమైపోయింది. సీపీఐతో హోరాహోరీ తలపడిన కొత్తగూడెంలో మ్యాజిక్ ఫిగర్‌కు 9 స్థానాలు తక్కువైనా ఆరుగురు ఇండిపెండెంట్లు గెలవడం, ఎంపీ, రాజ్యసభ సభ్యులు కూడా ఉండడం, అవసరమైతే ఎమ్మెల్సీలను కూడా ఎక్స్‌అఫిషియోలుగా రంగంలోకి దించడం, ఏదీ కుదరకపోతే సీపీఐతో స్నేహపూర్వక ఒప్పందం చేసుకుని పదవులు, పదవీకాలం పంచుకోవడం లాంటి వ్యూహాలతో మేయర్ పీఠంపై కూర్చునేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. కరీంనగర్‌లో బీజేపీకి మెజార్టీ రావడంతో అక్కడ ఆ పార్టీ అభ్యర్థే మేయర్ కానున్నారు. ఇక పీసీసీ అధ్యక్షుడి సొంత జిల్లా అయిన నిజామాబాద్‌లో ఎంఐఎం సహకారంతో మేయర్ కుర్చీ దక్కించుకునే దిశలో కాంగ్రెస్ పావులు కదుపుతోంది.

**క్యాంపులు షురూ..!**

ఏకంగా 40 మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో హంగ్ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో క్యాంపు రాజకీయాలకు తెరలేచింది. ఈనెల 16వ తేదీ వరకు గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లను కాపాడుకోవాల్సి ఉండడంతో దాదాపు అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీలు క్యాంపులు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. మున్సిపాలిటీల్లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా పేర్లు నమోదు చేసుకోవడానికి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ సభ్యులు. రాజ్యసభ సభ్యులు శనివారం సాయంత్రం లోగా పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంది. అలా నమోదు చేసుకున్నవారికే.. ఈనెల 16వ తేదీన నిర్వహించే మేయర్, డిప్యూటీ మేయర్, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హత ఉంటుంది.

**కార్పొరేషన్లలో ఇలా..**

నల్లగొండ, మంచిర్యాల, రామగుండం, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో మూడు చోట్ల కాంగ్రెస్ గెలిచింది. నల్లగొండ, మంచిర్యాల, రామగుండంలో మేయర్ పీఠం దక్కించుకోవడం ఖాయమైంది.

# కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా

వకుళాభరణం

"కరీంనగర్ తీర్పు స్ఫూర్తితో హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం." అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. "ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారని, అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోందని హెచ్చరించారు. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు సహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం. ఈ అద్భుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. బండి సంజయ్ హిందుత్వమే మాట్లాడతారు. అభివృద్ధి మాట్లాడరు. కరీంనగర్ కు నయాపైసా కూడా తేలేదంటూ పిచ్చి కూతలు కూసిన వాళ్లకు చెంప పెట్టు తీర్పు ఇచ్చారు. కర్రు కాల్చి వాతపెట్టారు. కరీంనగర్ ప్రజలను ఆదుకునేది, అభివృద్ధి చేసేది మోదీ ప్రభుత్వమేనని నమ్మి ఆదరించారు. 5 ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో చేతల్లో చూపిస్తాం అన్నారు. కరీంనగర్ అభివృద్ధికి రూ.1500 కోట్లు మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నయాపైసా ఇయ్యలేదు. ప్రజలు బేరీజు వేసి ఆశీర్వదించారు అన్నారు. కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు. నరేంద్రమోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో... మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. ఇప్పుడు 30 సీట్లు గెలిచినం. కొన్ని కారణాలవల్ల మరో 3గురికి సీట్లు ఇవ్వలేకపోయినా కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారు. మరో ముగ్గురు ఇండిపెండెంట్లు వస్తున్నారు. అందరూ షాక్ తినేలా ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నరు. మాజీ మేయర్ సునీల్ రావు కు ఫోన్ చేసి బీజేపీకి మద్దతిస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు. వారందరి సహకారం తీసుకుంటాం. అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతామని అన్నారు. ఎంఐఎం కాంగ్రెస్ తో సంసారం చేస్తోంది. బీఆర్ఎస్ కు కన్ను కొట్టింది. ప్రజలు గమనించారు. గతంలో 7 సీట్లున్న ఎంఐఎంను 3 సీట్లకే పరిమితం చేశారు. ఎంఐఎం పార్టీ కార్యాలయ డివిజన్ లో ఆ పార్టీని బద్దలు కొట్టినం. ఎంఐఎం కు ఆదరణ ఉన్న కాశ్మీర్ గడ్డ వంటి ప్రాంతాల్లోనూ బీజేపీ సత్తా చాటాం. గతంలో ఎంఐఎం అరాచకాలు చాలా చేసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసింది. వాళ్ల షాపులను, ఇండ్లను ధ్వంసం చేసినా భయపడలేదు. ధైర్యంగా వాళ్లు పోరాడారు.

# మునిసిపల్ ఎన్నికల్లో బలపడ్డాం

ఫిబ్రవరి 13

మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ బలపడిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించిందని చెప్పారు. మజ్లిస్ కారణం గానే పలు మునిసిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎ?సలు విజయం సాధించాయన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. "అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించే ప్రయత్నం చేశాయి. బీజేపీ గెలుపును అడ్డుకోవడమే లక్ష్యంగా.. రెండో స్థానంలో కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ ఏది ఉంటే ఆ పార్టీకి ఓటు వేయాలని అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలకు పిలుపునిచ్చారు. మజ్లిస్ మద్దతు లేకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలవలేవు. మేం చాలా చోట్ల స్వల్ప తేడాతో ఓడిపోయాం. 250కు పైగా వార్డుల్లో బీజేపీ విజయం సాధించి 6 మునిసిపాలిటీల్లో ఏకైక అతి పెద్ద పార్టీగా అవతరించింది. తొలిసారిగా నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లను కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాం. వేములవాడ, రాయికల్, నారాయణపేట్, ఆదిలాబాద్, మెట్‌పల్లి బీజేపీ ఖాతాలో చేరబోతు న్నాయి. త్రిముఖ పోటీ వల్ల కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి కొంత నష్టం జరిగింది. గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో కూడా ఈసారి మాపార్టీ ఖాతా తెరిచింది.

# కాంగ్రెస్ ఫుల్ జోష్

## అంచనాలకు తగిన ఫలితాలతో ఉత్సాహం

ఫిబ్రవరి 13

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అంచనాలకు తగినట్టుగానే ఆధిక్యత సాధించడంతో అధికార కాంగ్రెస్‌లో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 26నెలల తర్వాత, 2024 పార్లమెంటు ఎన్నికల అనంతరం పార్టీ గుర్తులపై జరిగిన ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించు కోవడంపై నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పట్టణ ఓటర్ల మనసును గెలుచుకోవడానికి పార్టీ పనితీరే కారణమని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా గత 26 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లో విశ్వా సం పెరిగిందని అంటున్నారు. ఉచిత బస్సుతో పాటు సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లాంటి పథకాలు ఈ ఎన్నికల్లో గెలిచేందుకు కీలక పాత్ర పోషించాయని, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పకడ్బందీగా సాగిన ఎన్నికల ప్రచారం, వ్యూహాల అమలు కూడా ఫలితాన్నిచ్చాయని పేర్కొంటున్నారు.

**మంత్రుల నియోజకవర్గాల్లో స్వీప్**

రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తోన్న వారందరి సొంత నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్, మద్దూరు, కోస్గి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిధిలోని మధిరతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి (హుజూర్‌నగర్, నేరేడుచర్ల), దామోదర రాజనర్సింహ (ఆంథోల్), వాకిటి శ్రీహరి (మక్తల్), సీత క్క (ములుగు), పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి (ఏదులాపురం), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (మంథని), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్), వివేక్ (చెన్నూరు), పొన్నం ప్రభాకర్ (హుస్నాబాద్)లలో కాంగ్రె స్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దక్కించుకుంది. మంత్రులు అజహరుద్దీన్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావులు ప్రాతినిధ్యం వహిస్తున్న చోట్ల మున్సిపల్ ఎన్నికలు జరగలేదు.

**వాటి కోసం స్వతంత్రుల సాయం**

సొంతంగా మ్యాజిక్ ఫిగర్ రాని ఐదు చోట్ల స్వతంత్రుల సాయంతో గెలిచేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. గద్వాల, వేములవాడల్లో ఇద్దరు చొప్పున ఇండిపెండెంట్లు, మొయినాబాద్, బెల్లంపల్లిలో ఐదుగురు, పరిగిలో ఇద్దరు స్వతంత్రుల సహకారంతో ఆయా మున్సిపాలిటీ లు, జగిత్యాలలో రెండు కాంగ్రెస్ వర్గాల మధ్య సయోధ్య కుదర్చడం ద్వారా పాగా వేసేం దుకు వ్యూహాలు రచిస్తోంది.



## మున్సిపల్ ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 13:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములలో ఏర్పాటు చేసిన మిర్యాలగూడ, హాలియా, నాగార్జునసాగర్ మునిసిపల్ ఓట్ల లెక్కింపు కేంద్రాలను నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ఓట్లు లెక్కిస్తున్న విధానాన్ని, వెబ్ లో పంపిస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. మూడు కేంద్రాలను నిశితంగా పరిశీలించారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, తహసీల్దార్ పి.శ్రీనివాస్ లున్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం

## ఒక్క ఓటుతో ఓడిన 18వ వార్డ్ టిఆర్ఎస్ వార్డ్ అభ్యర్థి





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13:- (ప్రభాత సూర్య)** వా మిర్యాలగూడ మునిసిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో మొత్తం 93,020 ఓటర్లలో 72,036 మంది ఓటు వేయగా కాంగ్రెస్ 31, బిఆర్ఎస్ 14, బిజెపి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, స్వతంత్ర అభ్యర్థులు ఒకొక్క వార్డు గెలుచుకున్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగగా శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడయ్యాయి. ఒకటో వార్డు గడ్డం దీపిక బిఆర్ఎస్,

2 వార్డు గుడిసె జానకమ్మ బిఆర్ఎస్
3 వార్డు బంటు పద్మ కాంగ్రెస్,
4 వార్డు పుట్టపాక శీను ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 34 మెజారిటీ,
5 వార్డు రావూరి అరుణ బిఆర్ఎస్,
6 వార్డు ఆడోతు అశోక్ కాంగ్రెస్167 మెజారిటీ,
7 వార్డు సందేశి రజిని బిఆర్ఎస్
8 వార్డ్ ఆంగోతు చక్రపాణి కాంగ్రెస్,
9 వార్డు అవుట శ్రీనివాస్ కాంగ్రెస్
10 వార్డు తిరుమలగిరి గీత కాంగ్రెస్,
11 వార్డు మర్రి అంజిబాబు బిఆర్ఎస్,
12 వార్డు దీరావత్ స్వర్ణ కాంగ్రెస్,
13 వార్డు తిరుమలగిరి వజ్రం బిఆర్ఎస్,
14 వార్డు వడ్డేపల్లి శ్రీను బిఆర్ఎస్,
15 వార్డు ఆర్క్ శ్రీజ కాంగ్రెస్ 95 మెజారిటీ
16 వార్డు జన్నపాల సునీత బిఆర్ఎస్,
17 వార్డు నూకల కవిత కాంగ్రెస్,
18 వార్డులో ఒక ఓటు మెజారిటీతో బూడిద సైదులు కాంగ్రెస్,
19 వార్డు ఎర్రమళ్ళ దినేష్ బిఆర్ఎస్ 1070 మెజారిటీ,
20 వార్డు దేశిడి శ్రీలేఖ కాంగ్రెస్,
21 వార్డు నాగరాజు బీజేపీ 350 మెజారిటీ,
22 వార్డు పద్మశెట్టి లక్ష్మి బిఆర్ఎస్,
23 వార్డు ఎండి.ఇలియాస్ బిఆర్ఎస్,
24 వార్డు తీరంశెట్టి సీత బిఆర్ఎస్,
25 వార్డు ఆడోత్ మనోజ్ కాంగ్రెస్,
26 వార్డు పొదిల నిక్షిత్ ఇండిపెండెంట్,
27 వార్డు గొట్టిముక్కుల ఝాన్సీ కాంగ్రెస్,
28 వార్డు గంగుల బిక్షం బిఆర్ఎస్,
29 వార్డు షేక్ జావీద్ కాంగ్రెస్,
30 వార్డు ఆలగడప విజయ కుమారి కాంగ్రెస్,
31 వార్డు చిలుకూరి సుధా కాంగ్రెస్,
32 వార్డు మహమ్మద్ హమీదుద్దీన్ కాంగ్రెస్,
33 వార్డు షేక్ సాహేర బేగం కాంగ్రెస్,
34 వార్డు దైద స్వప్న కాంగ్రెస్,
35 వార్డు దైద సొంసుందర్ కాంగ్రెస్,
36 వార్డు షేక్ అబ్దుల్లా కాంగ్రెస్,
37 వార్డు పెద్ది శీను బిఆర్ఎస్,
38 వార్డ్ : కోడిరెక్క భవాని కాంగ్రెస్,
39 వార్డు మహమ్మద్ అబ్దుల్ సలీం కాంగ్రెస్ 470,
40 వార్డు మిట్టపల్లి శ్రీదేవి కాంగ్రెస్,
41 వార్డు గుడిపాటి శిరీష కాంగ్రెస్ 761 మెజారిటీ,
42 వార్డు సోమగాని చంద్రకళ కాంగ్రెస్,
43 వార్డ్ మహమ్మద్ షభానాబేగం కాంగ్రెస్,
44 వార్డు మలగం రమేష్ కాంగ్రెస్ 535 మెజారిటీతో,
45 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బంటు వెంకటేశ్వర్లు 850,
46 వార్డ్ బంటు శ్రీను 406 మెజారిటీతో
47 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఫారుక్ మహమ్మద్,
48 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి పందిరి అనిత 604మెజారిటీతో గెలుపొందారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు నిర్వహించారు.

## నాకు ఘనవిజయం అందించిన 25 వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ 25 వ వార్డు కౌన్సిలర్ కడవ నవీన్ కుమార్



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 25 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలిపించినందుకు కడవ నవీన్ కుమార్ వాడు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ పొంగులేటి సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానాన్ని తెలిపారు.

# చాణిక్య సర్వేనే నిజమైంది

### మున్సిపల్ ఎన్నికల్లో చాణిక్య పొలిటికల్ సర్వే రిపోర్ట్ సక్సెస్

### 95శాతం సక్సెస్ రేట్ తో చాణిక్య సర్వే ఫలితాలు

### మీడియా సమావేశంలో చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ హర్షం





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95 శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని ఏదులాపురం కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం వైరా కల్లూరు సత్తుపల్లి మధిర ఇల్లందు కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు వారికి ఉన్న విజయావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధి కోడిరెక్క ఉమా శంకర్ పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బి ఆర్ ఎస్ శ్రేణులు....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, మహిళా నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి , కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి , లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్ , ముఖిద్, కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని కోరిన మిద్దెల మల్లారెడ్డి అందుకు కమిషనర్ స్పందించి శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీల నాయకుల సలహా సూచనలు పరిగణలోకి తీసుకుని అభివృద్ధికి అన్నీ విధాల సహకరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి మిద్దెల మల్లారెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకే ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేయాలి.......

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 13:-( ప్రభాత సూర్య): జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.గతంలో కూడా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ గా రిజర్వ్ అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గా అగ్రకులాల వారికి ఇచ్చి బీసీలను మోసం చేశారని ఆ యొక్క తప్పిదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు రెండున్నర సంవత్సరాలు బీసీలకు చైర్మన్ గా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీని ఇప్పుడు నిలబెట్టుకోవాలని అన్నారు.నల్గొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు అన్ని పదవులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి పదవులు అనుభవిస్తున్నారని కనీసం చైర్మన్ లాంటి పదవులైన బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని కోరారు.

## ఏడవ వార్డులో కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ఘనవిజయం



**చౌటుప్పల్.ఫిబ్రవరి13. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలలో లక్కారం ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా రెండవసారి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించినందుకు ఓటర్లకు, అనునిత్యం అహర్నిశలు తన గెలుపు కోసం శ్రమించి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలందరికీ ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తమ దృష్టి అంతా ఏడవ వార్డు అభివృద్ధిపై కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఏడో వార్డును మరింత అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం



**7 వార్డుల్లో గెలిచిన కాంగ్రెస్కు అధికారం**

**3 వార్డులకు పరిమితమైన BRS**

**1నుండి 2 వార్డులకు పెరిగిన బీజేపీ ప్రాతినిధ్యం**

**ఆలేరు. ఫిబ్రవరి 13. ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది. ఆలేరు మున్సిపాలిటీ లో మొత్తం 12 వార్డులకు కాంగ్రెస్ 7 స్థానాలు గెలుచుకుని మున్సిపాలిటీలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. బీఆర్ఎస్ 3 స్థానాలు, బీజేపీ 2 స్థానాలతో సరిపెట్టుకున్నాయి.

ఈరెండు పార్టీ శ్రేణుల్లో కొంత నిరాశ అలుముకుంది.

కాంగ్రెస్ గెలిచిన కౌన్సిలర్లు

- 2వ వార్డులో వానరాసి మరియమ్మ మార్క్ 477 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.
- 6వ వార్డులో అంగిడి ఆంజనేయులు 449 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు.
- 7వ వార్డులో బీజనా బాలామణి భాస్కర్ 532 ఓట్ల మెజారిటీతో రికార్డు స్థాయి విజయం నమోదు చేశారు.
- 9వ వార్డులో పస్తం ఆంజనేయులు 474 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.
- 10వ వార్డులో మల్లెల సరిత శ్రీకాంత్ 171 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
- 11వ వార్డులో జూకంటి సంపత్ 31 ఓట్ల తేడాతో గెలుపొందారు.
- 12వ వార్డులో జెట్ట నీరజ సిద్దులు 443 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

**బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు**

1 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కోమ్మల్ల మౌనిక 365 ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా,

3వ వార్డులో యాట శివ 52 ఓట్ల తేడాతో గెలిచారు. 4వ వార్డులో బీజని కళ్యాణి మధు 46 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం పొందారు.

**బీజేపీ కౌన్సిలర్లు**

5వ వార్డులో బీజేపీ అభ్యర్థి పాశికంటి సంపత్ 160 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. 8వ వార్డులో బోట్ల సంపత్ కేవలం 3 ఓట్ల తేడాతో ఉత్కంఠభరిత విజయం సాధించారు.

కొన్ని వార్డుల్లో భారీ మెజారిటీలు నమోదవగా, మరికొన్ని చోట్ల స్వల్ప తేడాతో ఫలితాలు తేలాయి.

మొత్తం ఫలితాలు పరిశీలిస్తే ఆలేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని దక్కించుకున్నారు.

## కోరల్ హాస్పిటల్ వారి సహకారంతో,వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన ఉచిత దంత,మరియు కంటి,వైద్య శిబిరం!



కారిక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ లక్ష్మీరాంరెడ్డి




**తుర్కపల్లి ఫిబ్రవరి 13 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని, వీరారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు కోరల్ హాస్పిటల్ వారి సహకారంతో,ఉచిత దంత వైద్య శిబిరం మరియు కంటి పరీక్షలు ఏర్పాటు చేసిన,సుశ్రుత గ్రామీణ వైద్య నిపుణులు,సూర్యదినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ అంబటి చెన్నకిష్టయ్య,ఉచితంగా డెంటల్ చెకప్ కంటి పరీక్షలు (క్యాంపు)నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలిస్తూ,డెంటిస్ట్ డాక్టర్ అంబటి సునిత (బి.డి.ఎస్.ఎండీఎస్,ఓరల్ మెడిసిన్ ు మాక్సిల్లోఫేషియల్ రేడియాలజీ )పరిశీలిస్తూ,విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,రోజుకి కనీసం రెండు సార్లు బ్రష్ చెయ్యాలి అని, అలాగే అన్నం తిన్న తర్వాత నోట్లో నీళ్ళు పోసుకొని శుభ్రంగా కడుక్కోవాలి అని సలహా ఇచ్చారు,మనకి పళ్లు చాలా ముఖ్యం అని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు.నెలకి ఒకసారి బ్రష్ మారుస్తుండాలి అని చెప్పారు.అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు ఈ కారిక్రమంలో పాల్గొన్న వీరారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి,సృశ్రుత గ్రామీణ వైద్య నిపుణులు,మరియు సూర్య దినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ అంబటి చెన్నకిష్టయ్య,స్కూల్ హెడ్ మాస్టర్,మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ లో ఫార్వర్డ్ బ్లాక్ బోని




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ బోణి చేసింది. తొలి సారి ఎన్నికల్లో అది కూడ మిర్యాలగూడలో బలం లేదనే ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుపై నవ యువకుడు పట్టేపాక శ్రీను నాలుగో వార్డు ఈదులగూడ నుండి పోటీ చేసి సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి చీమట వెంకటేశ్వర్లు పై 31ఓట్ల మెజారిటీ తో గెలిచారు. శ్రీనుకు 621 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వర్లుకు 590, కాంగ్రెస్ అభ్యర్థి చల్ల నాగమ్మకు 413, బిజెపి అభ్యర్థి సైదులుకు 8 ఓట్లు వచ్చాయి. శ్రీనును ఎఐఎఫ్బి జిల్లా ఇంచార్జి పరంగి రాము, నాయకులు ఎండి. జమీల్ అభినందించారు. రాష్ట్రంలో ఐజ మున్సిపాలిటీని, అనేక వార్డులను ఎఐఎఫ్బి పాగా వేసిందన్నారు, హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్


మునుగోడు, ఫిబ్రవరి 13 (ప్రభాత సూర్య): మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా,ప్రజాప్రతినిధులుగా,అధికారులుగా వ్యవహరించారు..విద్యార్థులు తరగతిగదిలో పాఠాలు బోధించారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.విద్యార్థులను అభినందించారు.




# మునుగోడు నియోజకవర్గం లోని చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయం







## చండూరు లో విజయోత్సవ ర్యాలీ

**చండూరు, ఫిబ్రవరి 13(ప్రభాత సూర్య):** చండూరు లో విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తా నా మీద నమ్మకంతో పార్టీ మీద నమ్మకంతో నిలబడ్డ అభ్యర్థుల మీద నమ్మకంతో గెలిపించిన వారందరికీ శుభాకాంక్షలు గతంలో గెలిచిన వారిలాగా భూకబ్జాలు పంచాయతీలు చేయము. చండూరు ప్రజలను కడుపులో పెట్టుకుంటాం. గెలిచిన ఏడుగురు వార్డు కౌన్సిలర్ల తరపున మాటిస్తున్న... ఎవరికి కష్టమొచ్చినా కుటుంబ సభ్యుడి లాగా ఉంటాం.కడపలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పులివెందుల ఎట్లనో... మునుగోడు రాజ్ గోపాల్ రెడ్డికి అట్ల మునుగోడు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ప్రాణం పోయినా చేయడు రాజగోపాల్ రెడ్డి. ఎంతోమంది యువకులు మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. వారిని కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది. రాబోయే మూడు సంవత్సరాలలో చండూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా .ఇండ్లు లేని పేదవారికి ప్రభుత్వ భూమిని గుర్తించి వార్డుకు 50 మంది చొప్పున పేదవారికి ఇండ్లు కట్టించి ఇస్తా. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజ్ గోపాల్ రెడ్డి డైరెక్షన్ తో సిపిఐ కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయి. చండూరు మున్సిపాలిటీని సిపిఐ కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కైవసం చేసుకున్నాయి. రాజగోపాల్ రెడ్డి ప్రతి పేదవాని గుండెలో ప్రేమగా నిలబడతాడు. ప్రజల కోసం తపన పడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వినూత్నంగా ఆలోచిస్తారు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ సిపిఐ పార్టీలు ఐక్యంగా సాగితే నియోజకవర్గంలో తిరుగు ఉండదు కలిసికట్టుగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటాం..

# నర్సాపూర్ మున్సిపాలిటీలో హంగ్

### ఎవరిని వరించునో చైర్మెన్ పదవి

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి13:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ లో మొత్తం స్థానాలు 15 కాగ బి ఆర్ ఎస్ 5 సీట్లు,బీజేపీ 4 సీట్లు,కాంగ్రెస్ 6 సీట్లు గెలుచుకొని చైర్మెన్ పదవి అందని ద్రాక్ష్యగా మారడంతో హంగ్ అనివార్యమైంది.దీంతో బీజేపీ, బి ఆర్ ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకులు ఎవరికి వారు గెలిచిన వారిని తీసుకొని క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీ లో ఎలాగైనా జెండా ఎగురవేయాలని ,ఆయా పార్టీల నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.అధికారం దక్కించుకునేందుకు ఇతర పార్టీలకు చెందిన వార్డు సభ్యులను కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తూ ఒక్కసభ్యునికి కోటి రూపాయలు నజరానా లు ఇస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వెల్లువత్తు తున్నాయి.చివరికి నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ పదవి ఎవరిని వరించునో వేచి చూడాల్సిందే మరి.





# ప్రేమా? ఆకర్షణా?

## క్షణిక మోహంలో కరిగిపోతున్న కలలు -- బాధ్యత మరిచిన బంధాలకు బలవుతున్న యవ్వనం !



**హైదరాబాద్, ఫిబ్రవరి 13( ప్రభాత సూర్య):** నేటి యువతరం ఒక ప్రమాదకరమైన భ్రమలో జీవిస్తోంది. 'ఆకర్షణ'ను ప్రేమగా భ్రమించడం, భావోద్వేగాలను భవిష్యత్తు కన్నా గొప్పగా భావించడం వల్ల అనేక జీవితాలు పణంగా పెట్టబడుతున్నాయి. ముఖ్యంగా ఫిబ్రవరి 14 రాగానే ప్రపంచమంతా ఎర్రటి రంగులో మునిగిపోతుంది. కానీ ఆ రంగుల వెనుక దాగి ఉన్న చేదు నిజాలు చాలా గాఢమైనవి. ప్రేమ అనే పవిత్ర భావనను కేవలం ఒక ప్రదర్శనగా మార్చేసిన ఈ కాలంలో, బాధ్యతను విస్మరిస్తే జీవితం విషాదాంతమవుతుందనే హెచ్చరికలు మన కళ్లముందే కనిపిస్తున్నాయి.

**మార్కెట్ మాయాజాలం -- భావోద్వేగాల వ్యాపారం**

'వాలెంటైన్స్ డే' పేరుతో నేడు ప్రేమ ఒక మార్కెట్ వస్తువుగా మారిపోయింది. గులాబీలు, ఖరీదైన బహుమతులు, సోషల్ మీడియా హంగామా ఇవన్నీ యువత మనసులను ఒక కృత్రిమ భావోద్వేగ ఉత్సవంలోకి నెట్టేస్తున్నాయి. ఇక్కడ వేధిస్తున్న ప్రశ్న ఏమిటంటే -- ఇది నిజమైన హృదయాల కలయికా? లేక వ్యాపార శక్తులు సృష్టించిన మాయాజాలమా? త్యాగం, నిబద్ధత, పరస్పర గౌరవం పునాదిగా ఉండాల్సిన ప్రేమ, నేడు కేవలం ఒక రోజు హంగామాగా మిగిలిపోవడం ఆందోళనకరం.

**ఆకర్షణను ప్రేమగా భ్రమించొద్దు**

బాహ్య సౌందర్యం, శైలి, మాటతీరు చూసి కలిగే క్షణిక ఆకర్షణను ప్రేమగా పొరబడటం ఒక పెద్ద అపోహ. ఇవి అద్దంపై రాసిన అక్షరాల్లాంటివి -- చిన్న నీటి చుక్క పడినా చెరిగిపోతాయి. నిజమైన ప్రేమ అంటే ఒకరినొకరు చూసుకోవడం మాత్రమే కాదు, కలిసి ఒకే లక్ష్యం వైపు ప్రయాణించడం. ఆర్థికంగా, మానసికంగా పరిపక్వత సాధించకుండా, కేవలం భావోద్వేగాలపై నిర్మించుకునే బంధాలు పేకమేడల వంటివి. ఆవేశం తగ్గి వాస్తవాలు ఎదురైనప్పుడు అవి కుప్పకూలిపోతాయి.

**డిజిటల్ ప్రేమ -- తెర వెనుక ఒంటరితనం**

నేటి డిజిటల్ యుగంలో ప్రేమకు ప్రమాణం 'లైక్స్' మరియు 'స్టేటస్'లు అయ్యాయి. 'పోస్ట్ పెట్టావా?' అన్నదే ప్రశ్నగా మారుతోంది తప్ప, 'పక్కన నిలబడ్డావా?' అన్న ఆలోచన రావడం లేదు. నిజమైన ప్రేమ ఫోన్ స్క్రీన్‌లో ఉండదు; జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు చేతులు పట్టుకుని నిలబడే ధైర్యంలో ఉంటుంది. ఆన్‌లైన్ ఆత్మీయత ఆఫ్‌లైన్ బాధ్యతగా మారకపోతే అది కేవలం కాలక్షేపమే అవుతుంది.

**దారి తప్పుతున్న భావోద్వేగాలు**

చదువు, కెరీర్ అనే రెండు కళ్లు మూసుకుని ప్రేమలో మునిగిపోతే జీవితం అగాధంలోకి వెళ్తుంది. కొద్ది రోజుల పరిచయాన్ని సర్వస్వంగా భావించడం మానసిక అపరిపక్వతకు నిదర్శనం. ఎదుటివారు ఇష్టం లేదు అనే నిర్ణయాన్ని గౌరవించలేని స్థితి ప్రేమ కాదు, అది స్వార్థం. కుటుంబ విలువలను విస్మరించి, ఆర్థిక స్థిరత్వం లేకుండా తీసుకునే ఆవేశపూరిత నిర్ణయాలు చివరకు కన్నీటి గాథలుగా మిగిలిపోతున్నాయి.

**ఒక విషాద గాథ -- సమాజానికి హెచ్చరిక**

తిరుపతి జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న ఒక హృదయవిదారక సంఘటన సమాజానికి ఒక కనువిప్పు లాంటిది. పెద్దలను ఎదిరించి, 'ప్రేమే సర్వస్వం' అని పెళ్లి చేసుకున్న ఒక మహిళ ఆశల పల్లకి మధ్యలోనే కుప్పకూలిపోయింది. భర్త బాధ్యతారాహిత్యం, అప్పుల ఊబి ఆమెను కుంగదీశాయి."ప్రేమ పెళ్లి చేసుకున్న పాపానికి.. నా పిల్లలు, నేను ఇంతటి నరకాన్ని అనుభవిస్తున్నాం. నా జీవితం తల్లిదండ్రులను కాదని ప్రేమ పెళ్లి చేసుకునే ప్రతి ఒక్కరికీ ఒక గుణపాఠం కావాలి" అంటూ ఆమె రాసిన లేఖ చదువుతుంటే గుండె తరుక్కుపోతుంది. చివరకు తన ఇద్దరు పిల్లల ప్రాణాలు తీసి, తానూ బలవన్మరణానికి పాల్పడింది. క్షణికావేశంలో తీసుకునే అపరిపక్వ నిర్ణయాలు ఒక నిండు సంసారాన్ని ఎలా నాశనం చేస్తాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం.

**బాధ్యతతో కూడిన బంధమే నిజమైన ప్రేమ**



నిజమైన ప్రేమలో పరస్పర గౌరవం, కుటుంబ విలువలు, ఆర్థిక అవగాహన అంతర్భాగంగా ఉండాలి. ప్రేమ మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చాలి తప్ప, అగాధాల్లోకి నెట్టకూడదు. వాలెంటైన్స్ డే అనేది ఒక రోజు వేడుక కాదు, అది రెండు మనసుల మధ్య జీవితాంతం నిలిచే బాధ్యతకు ఆరంభం కావాలి.

క్షణికమైన మోహానికి తలవొంచి జీవితాన్ని పణంగా పెట్టకండి. మీ వ్యక్తిత్వాన్ని గౌరవించి, మీ భవిష్యత్తును వెలిగించే పరిపక్వమైన బంధాన్నే ఎంచుకోండి. గుర్తుంచుకోండి... ప్రేమ మీ ఉన్నతికి సోపానం కావాలి తప్ప, పతనానికి పునాది కాకూడదు..

**జి. అజయ్ కుమార్**

---



## మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు మంచి ఫలితాలు

### వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం..

### శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితాలను సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ఈ ఎన్నునికల ఫలితాలు భవిష్యత్ అంతా బి ఆర్ ఎస్ దేనని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కీ సంకేతాలు పంపారని అన్నారు. బారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

---

## ఆరోగ్య లక్ష్మీ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న సర్పంచ్ రమాదేవి

**మునుగోడు ఫిబ్రవరి 13(ప్రభాత సూర్య) :** పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడంతో శుక్రవారం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో సర్పంచ్ పాలకూరి రమాదేవి చైర్మన్ గా ,10 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని, బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు..అంగన్వాడి టీచర్లు,బాలింతలు,విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు.



---



## అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం..

**మాదాపూర్ ప్రభాత సూర్య :**ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ శ్రీమతి సృజన ఐఏఎస్ కి వినతిపత్రం సమర్పించారు.స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, శ్రీమతి ధనలక్ష్మి, గోవిందరాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

---



## శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

### కారిక్రమంలో పాల్గొన్న తుర్కపల్లి బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ గోగికార్ శ్రీను

**తుర్కపల్లి ఫిబ్రవరి 13 ప్రభాత సూర్య:** తుర్కపల్లి గ్రామంలో ఈ రోజు ఉదయం శివ స్వాములు శైలంకు బయలుదేరినారు తుర్కపల్లి మండల కేంద్రంలోని శివమాల స్వాములు మండల కాల శివ దీక్షను పూర్తిచేసుకుని శుక్రవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లిన స్వాములు తరుణి శ్రీహరి, పెండెం బాలరాజు, ఎడపల్లి ప్రశాంత్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు గోగీకర్ శ్రీను పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదు:- టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి......



**ఆలేరు ఫిబ్రవరి 13 పబ్రాత సూర్య... :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు అభివృధి పనులకు, సంక్షేమానికి పట్టణ ప్రజలు పట్టం కట్టారని అలాగే ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య చేసే అభివృద్ధి పనులను చూసి ఆలేరు, యాదగిరి గుట్ట మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, రాష్ట్రంలో ప్రజా పాలనకు ఈ ఎన్నికలే నిదర్శనం అని తెలిపారు. ఇప్పటికైన ప్రతిపక్ష పార్టీలకు కన్నువిప్పు కావాలని, అలాగె త్వరలో జరిగబోయే జెడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వానికే తిరుగులేదని రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తెలిపారు ....

## మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల లో కాంగ్రెస్ అభ్యర్థి ధనలక్ష్మి ఘనవిజయం



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సూర్య) :** మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలను అధికారులు వెల్లడించారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలపరిచిన 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పద్మం ధనలక్ష్మి ప్రవీణ్ కుమార్ ఘన విజయం సాధించారు. బిఆర్ఎస్, సిపిఐ అభ్యర్థులపై 60 ఓట్ల పైచిలుకు మెజార్టీతో పద్మం ధనలక్ష్మి ప్రవీణ్ కుమార్ గెలుపొందారు. గెలుపొందిన అనంతరం పద్మం ధనలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో 22వ వార్డ్ కౌన్సిలర్ గా నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. 22వ వార్డులో ఏ చిన్న సమస్య తలెత్తిన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యకు త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తానని అన్నారు.

## జగద్గిరిగుట్ట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా

### మీ ఆశీస్సులతోనే హ్యాట్రిక్ (యాక్టీవ్)కార్పొరేటర్ గా 15 సంవత్సరాలు రాజకీయంగా సేవలందించా

### జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ మీ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సూర్య) :** మా తల్లిదండ్రులు కొలుకుల (బండి )సత్యనారాయణ, కొలుకుల లక్ష్మి నాకు జన్మనిస్తే జగద్గిరిగుట్ట డివిజన్ పురప్రజలు రాజకీయంగా నాకు పునర్జన్మని ఇచ్చారు. మీ ఆశీస్సులతోనే మూడు పర్యాయాలు హ్యాట్రిక్ కార్పొరేటర్ గా గెలిపించినందుకు పాదాభివందనాలు తెలియజేసుకుంటూ.. రాజకీయంగా విశిష్ట సేవలందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. శ్రీ వెంకటేశ్వర స్వామి, శివయ్య దీవెనలతో జగద్గిరిగుట్ట ప్రజల కుటుంబ సభ్యుడిగా మెదిలే గొప్ప భాగ్యం నాకు కలిగింది. రాజకీయంగా ఎన్నో సవాళ్లు, ఆటుపోట్ల ఎదుర్కొంటూ మన డివిజన్ ప్రజలే నా బలం..బలగం..అంటూ నేటి వరకు ముందుకు సాగాను. భవిష్యత్తులో కూడా మీకు సేవలు చేయాలనే దృఢ సంకల్పంతో,మీ ఆదరాభిమానాలతో ముందుకు రావాలని అనుకుంటున్నానని మాజీ, తాజా కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు.

# వీర తెలంగాణలో మరో నవ శకానికి నాంది పలికిన రజక నాయకుల గెలుపు

**రాష్ట్ర అధ్యక్షులు గోపి రజకలి..తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

ప్రజా సేవలో రజక బిడ్డలు రాష్ట్రానికే ఆదర్శం కావాలి



**హైదరాబాద్,ఫిబ్రవరి 13(ప్రభాత సూర్య):** మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టబోతున్న మన రజక సోదరులకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కమిటీ తరపున హార్థిక శు భాకాంక్షలు! మల్లెపువ్వుల్లాంటి స్వచ్ఛమైన సేవకు మారుపేరైన మన రజక బిడ్డలు, ఇప్పుడు పాలనలోనూ అదే నిజాయితీని, నిబద్ధతను చాటి చూపాలని ఆకాంక్షిస్తున్నాం. మీ గెలుపు కేవలం వ్యక్తిగతమే కాదు.. అది మన అందరి గెలుపుగా రాబోయే తరాలు నూతన నాయకత్వానికి ఒక గొప్ప స్ఫూర్తి! కావాలని గోపి రజక కోరారు.అవినీతిపై ఉక్కుపాదం మోపి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని మనస్ఫూర్తిగా నూతన కౌన్సిలర్లను కోరుకుంటున్నాము. మరొక్కసారి నూతన కౌన్సిలర్లకు మనస్ఫూర్తిగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.....

# మహాశివరాత్రి 23వ వార్షిక మహోత్సవంలో పూజా కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 13( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నందు మహాశివరాత్రి 23వ వార్షిక మహోత్సవంలో మొదటి రోజు పూజా కార్యక్రమాలు అఖండ దీపారాధన,గణపతి పూజ పుణ్యవచనం, ధ్వజారోహణం, జండా పూజ,రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకూర సతీష్ గౌడ్ శ్యామల దంపతులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పాలకూర సతీష్ గౌడ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పాలకూర గిరి, పాలకూర యాదయ్య గౌడ్, సూర్య ప్రధాన కార్యదర్శి సురపల్లి జోహార్, ఉపాధ్యక్షులు పట్నం రాములు గౌడ్,సురకంటి జనార్ధన్ రెడ్డి,ప్రచార కార్యదర్శి గొల్లూరి శ్రీశైలం సాగర్, పాలకూర వెంకటేష్ గౌడ్, బద్దం లింగస్వామి గౌడ్, అచ్చిని రవి, పాలకూరల జయసూర్య, ఆలయ పూజారి రాజమౌళి, గునిగంటి రాజు గౌడ్, బద్దుల రాందేవ్ యాదవ్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపులో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 13( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల రాచకొండ గ్రామ పరిధిలో హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపు నారాయణపురం గ్రామం నుండి గంధం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ముస్లిం మత పెద్దలు పూజా నిర్వహించి సులేమాన్ ఇంటి నుండి గంధం ఊరేగింపు ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కట్ల వనజ భాస్కరాచారి, చింతల శైలజ సత్యనారాయణ, సభావాత్ రఘు, పందుల యాదగిరి గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, రహీం షరీఫ్, రాచకొండ రమేష్ బాబు, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, లింగంపల్లి జంగయ్య, మొహమ్మద్ హర్షద్, మహమ్మద్ అడ్డు, అల్తాఫ్, జాంగిర్, ఉమా ఫారుక్ ముస్లిం నాయకులు, తదితరులు పాల్గొన్నారు


ఊదరి యాదయ్య
4వ వార్డు (బీఆర్ఎస్)



మోగుదాల పావని
9వ వార్డు (కాంగ్రెస్)


ఆలే శ్రీలత
6వ వార్డు(బీజేపీ)


కొయ్యడ శేఖర్
5వ వార్డు (బిఆర్ఎస్)


కాసర్ల మంజుల
7వ వార్డు (కాంగ్రెస్)


బద్రి గాలయ్య
8వ వార్డు (కాంగ్రెస్)


కొసనం రాకేష్ రెడ్డి
1వ వార్డు (కాంగ్రెస్)


పల్లె లావణ్య
3వ వార్డు(కాంగ్రెస్)


పోలేపల్లి లక్ష్మి
2వ వార్డు(బిజెపి)



దేప రమ్య
10వ వార్డు (కాంగ్రెస్)

# చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

## చౌటుప్పల్లో కాంగ్రెస్ పార్టీ 13 వార్డుల్లో ఘనవిజయం

## బీఆర్ఎస్ 03,బీజేపీ 03, సిపిఎం 01 స్థానాలు కైవసం


పాక చిరంజీవి
12వ వార్డు (కాంగ్రెస్)


గోశిక వినయ్ కుమార్
11వ వార్డు, (కాంగ్రెస్)


గడ్డం ఇందిరా
15వ వార్డు (బిఆర్ ఎస్)


బత్తుల వాణి
13వ వార్డు (కాంగ్రెస్)


ఊదుగు జ్యోతి
14వ వార్డు (కాంగ్రెస్)

**చౌటుప్పల్. ఫిబ్రవరి 13. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆదిత్యంతో విజయం సాధించింది. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు గెలుచుకొని విజయ దుందుభి మోగించింది. బీఆర్ఎస్ 3 స్థానాలు, బిజెపి 3 స్థానాలు, సిపిఎం 1 స్థానాలతో సరిపెట్టుకున్నాయి. టిఆర్ఎస్,బీజేపీ,సిపిఎం పార్టీ శ్రేణుల్లో కొంత నిరాశ అలుముకుంది.

**చౌటుప్పల్ పుర పోరులో వార్డుల వారీగా విజేతలు:**

1. రాకేష్ రెడ్డి (కాంగ్రెస్)
2. పోలెపల్లి లక్ష్మి (బీజేపీ)
3. పల్లె లావణ్య (కాంగ్రెస్)
4. ఊదరి యాదయ్య (బీఆర్ఎస్)
5. కొయ్యడ శేఖర్ (బీఆర్ఎస్)
6. ఆలే శ్రీలత (బీజేపీ)
7. కాసర్ల మంజుల (కాంగ్రెస్)
8. బద్రి గాలయ్య (కాంగ్రెస్)
9. మొగుదాల పావని (కాంగ్రెస్)
10. దేప రమ్య (కాంగ్రెస్)
11. గోశిక వినయ్ (కాంగ్రెస్)
12. పాక చిరంజీవి (కాంగ్రెస్)
13. బత్తుల వాణి (కాంగ్రెస్)
14. ఉడుగు జ్యోతి (కాంగ్రెస్)
15. గడ్డం ఇందిర (బీఆర్ఎస్)
16. బత్తుల జయమ్మ (సీపీఎం)
17. చింతల ఉమామహేశ్వరి (కాంగ్రెస్ -- ఏకగ్రీవం)
18. బుడ్డ సురేష్ (బీజేపీ)
19. పిల్లలమర్రి మధుసూదన్ (కాంగ్రెస్)
20. మహమ్మద్ హన్ను (కాంగ్రెస్)

**అభ్యర్థులు ఘనవిజయాన్ని సాధించారు.**

కొన్ని వార్డులో భారీ మెజారిటీలు నమోదు అవ్వగా, మరి కొన్ని వార్డుల్లో స్వల్ప తేడాతో ఫలితాలు తేలాయి. మొత్తం ఫలితాలు పరిశీలిస్తే చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని దక్కించుకున్నారు.

**మున్సిపల్ చైర్మన్ పదవిపై ఉత్కంఠత...**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో జరిగిన హోరాహోరి ఎన్నికల్లో కాంగ్రెస్ 13 వార్డులో విజయం సాధించింది. మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరించనున్నదో అని మున్సిపల్ ప్రజల్లో ఉత్కంఠత నెలకొన్నది.


చింతల ఉమామహేశ్వరి
17వ వార్డు (కాంగ్రెస్ ఏకగ్రీవం)


బత్తుల జయమ్మ
16వ వార్డు (సీపీఎం)


పిల్లలమర్రి మధుసూదన్
19వ వార్డు (కాంగ్రెస్)


బుడ్డా సురేష్
18వ వార్డు (బీజేపీ)


మహమ్మద్ హన్ను బాయ్
20వ వార్డు (కాంగ్రెస్)

# మలక్ పేట లో ట్రాఫిక్ సేఫ్టీ అవగాహనా కార్యక్రమం

**హైదరాబాద్:** నేషనల్ రోడ్డు సేఫ్టీ -- ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా నేషనల్ రోడ్డు సేఫ్టీ సందర్భంగా మలక్ పేట్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, అలాగే మనిషి విలువైన జీవితం గురించి ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్ను కచ్చితంగా పాటించాలి. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదు. సీట్బెల్ట్ ధరించడం తప్పనిసరి. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. ఓవర్ స్పీడ్, సెల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారి తీస్తాయని అన్నారు.ట్రాఫిక్ నియమాలు మన భద్రత కోసమే రూపొందించబడ్డాయి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణమవుతుంది. కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తుంటారు --- కాబట్టి సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మన బాధ్యత. డబ్బు, వస్తువులు తిరిగి సంపాదించవచ్చు. కానీ ఒకసారి కోల్పోయిన ప్రాణం తిరిగి రాదు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని, ఇతరుల ప్రాణాలను గౌరవించాలి. ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పాంప్లెట్లు పంపిణీ చేసి, రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.



# డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించకపోతే రద్దు

## అర్హులైన ఇతరులకు కేటాయింపు... హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతం స్పష్టీకరణ






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13:** డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించక పోతే వాటి కేటాయింపు ను రద్దు చేసి అర్హులైన ఇతరులకు మంజూరు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ స్పష్టం చేశారు. వివిధ దశల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన పఠాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు డబల్ బెడ్ రూమ్ కాలనీ లను సందర్శించి పనుల పురోగతిని సమీక్షంచారు. హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కూమార్, సంగారెడ్డి ప్రాజెక్టు డైరక్టర్ సి. చలపతి రావు, ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి.నర్సయ్య తదితరులతో కలిసి కర్దనూరు, పోచారం, అమీన్ పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆయా కాలనీల్లోని స్థితిగతులను తెలుసుకున్నారు. తొలుత కర్దనూనూర్ లో సుమారు 9 ఎకరాల విస్తీర్ణం లో దాదాపు రూ. 140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాలనీ లోని పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇక్కడ ప్రధానంగా మౌలిక వసతుల పనులు మాత్రమే మిగిలి ఉన్నందున, వాటన్నిటిని పూర్తి చేసి, వచ్చే నెలలో లబ్దిదారులకు కేటాయించేలా చూడాలన్నారు. శంకరపల్లి ప్రధాన రహదారిలో, అవుటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ కాలనీ మంచి ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని,కాలనీలో మెరుగైన వసతులతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు.మొదటి ఫేస్ లో పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన 540 ఇండ్ల కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్ధిదారులే నివసిస్తున్నారా, లేదా అన్న అంశం పై సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇక్కడ చాలామంది నివసించటం లేదని, వారు రాకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేస్తూ, ఇకపై ఆకస్మికంంగా తనిఖీ లు చేస్తామన్నారు.స్థానికులతో మాట్లాడుతూ, వెల్ఫేర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకుని, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించుకోవడం పట్ల అభినందించారు. ఆయ బ్లాక్ లో ఏ ఫ్లాట్ లో ఎవరు ఉంటున్నారన్న లిస్టును కూడా ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసిస్తూ,ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇండ్లలో నివసించకుండా కేవలం తాళాలు వేసుకుని, లేదా అద్దెకు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడితే కఠింగా వ్యవహరించనున్నామని ఎండి గౌతం పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బల్డింగ్ అసోసియేషన్ వారు సభ్యులందరికీ గట్టిగా చెప్పాలని, ఇప్పటికే ఈ కాలనీల్లో నివసించని వారి వివరాలను తెలుసుకున్నామని, ఇకపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, ఇండ్లలో ఉండని వారికి ఇండ్లను రద్దు చేస్తామని అన్నారు.అనంతరం పోచారంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 720 ఇండ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ పనులన్నీ వచ్చే నెలలో పూర్తి కానున్న నేపథ్యంలో, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్, కమ్యూనిటీహాల్ వంటివి కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు.పిమ్మట అమీన్ పూర్ లో ప్రాంతంలో ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించినడబుల్ బెడ్ రూం కాలనీలో విస్తృతంగా పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులపై సమీక్షించారు. ముఖ్యంగా ఎంతో సుందరంగా, ప్రతి వీధిలోను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పచ్చని మొక్కలు, పాఠశాల వంటివి ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా అనేక మంది ఇక్కడ నివాసముండకుండా వేరే చోట ఉంటున్నారంటూ స్థానికులు చెప్పారు. దీనిపై స్పందిస్తూ, ఇండ్ల కేటాయించిన వారికి ఇక్కడి నివాసం ఉండటానికి ఇష్టపడకపోతే, రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర పేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రామేశ్వరం బండ లోని జెఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి

వరంగల్: పరకాలలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మాందారిపేట గోవిందపూర్ గుట్టల వద్ద మలుపు వద్ద టిప్పర్ బోల్తాపడటంతో డ్రైవర్ దేవేందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ కి ఎవరు అడ్డురాలేదని, డ్రైవర్ తప్పిదం వల్లే ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మాజీద్ పూర్ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి

మేడ్చల్: మేడ్చల్ జిల్లా జీనమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాజీద్ పూర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం క్రేన్, టాటా ఏస్, బొలెరో వాహనాలు ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారికి స్థానికులు, పోలీసులు సహాయంతో సమీప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రారంభం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. రాష్ట్రంలో 7 కార్పొరేషన్లు,116 మున్సిపాలిటీ లలో ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 123 కేంద్రాల్లో ఓట్లు లెక్కిస్తున్నారు..మధ్యాహ్నం వరకు మున్సిపాలిటీల ఫలితాలు సాయంత్రం లోగ కార్పొరేషన్ల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాక సాధారణ బ్యాలెట్ పేపర్ల కౌంటింగ్ ప్రారంభం కానుంది.

## సృష్టి సరోగసి కేసులో డాక్టర్ నమ్రత అరెస్టు

**హైదరా బాద్:** సృష్టి సరోగసి కేసులో డాక్టర్ నమ్రతతో పాటు ఆమె కొడుకును ఈడీ అధికారులు అరెస్ట్ చేసారు. గిరిజనుల వద్ద నుంచి బిడ్డలను కొనుగోలు చేసి సరోగసి ద్వారా పుట్టినట్లు నమ్మించి కోట్ల రూపాయలు మోసం చేసినట్లు ఆరోపణ. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్పై దాడుల్లో 30 కోట్ల అక్రమ ఆస్తులున్నట్లు గుర్తించారు. ఎనిమిది బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసారు. మనీ లాండరింగ్ యాంగిల్లో ఈడీ దర్యాప్తు చేస్తోంది. సరోగసీ ముసుగులో చైల్డ్ ట్రాఫికింగ్ కూడా చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ఖానామెట్ లో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్: మాదాపూర్ ఖానామెట్ లోని సర్వేనెంబర్ 55 లో 2.5 రెండున్నర ఎకరాలలో ఉన్న అర్ధనారీశ్వర టెంపుల్ వెలుపలే వెలసిన షాపులను హైడ్రాధికారులు కూల్చివేశారు. ఈ కూల్చివేతలకు ఆలయ సభ్యులు, పూజారులు, స్థానికులు అడ్డుకున్నారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా స్టేటస్కో ఉండంగా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపడుతున్నారని ఆరోపించారు. అధికారుల తో అడ్డుకునే క్రమంలో యుద్ధ వాతావరణం నెలకొంది.

## గగన్ యాన్ మరింత ఆలస్యం

బెంగళూరు, ఫిబ్రవరి 12, (న్యూస్ పల్స్)


ఇస్రో ప్రతిష్టాత్మక ప్రయోగం మరింత ఆలస్యం కాబోతోందా..? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. అవుననిపిస్తుంది. వీలైనంత త్వరగా ప్రయోగాన్ని చేపట్టి సక్సెస్ కొట్టాలనుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఏదో ఒక అవరోధం ఎదురవుతూనే ఉంది. అవి కూడా ఊహించని అవరోధాలు.. కలలో కూడా.. శత్రు దేశాలు కూడా ఊహించని వైఫల్యాలు ఇటు ఇస్రోని కూడా షాక్ గురి చేసిన ఉదాహరణలు ఇటీవల వరుసగా జరిగాయి. అవే రాకెట్ ప్రయోగం ఫలితాలు.. అదే ఇప్పుడు ఇస్రో ప్రెస్టీజియస్ ప్రాజెక్టు అయిన గగన్‌యాన్ మరింత ఆలస్యం అవుతోంది..!!భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ప్రయోగాల్లో గగన్ యాన్ ప్రాజెక్ట్ ఒకటి. ముందుగా 2027 లో గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు ఇస్రో ఏర్పాట్లు మొదలు పెట్టింది. భారత్ చేపట్టనున్న తొలి మానవ సహిత ప్రయోగం కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇస్రో ఎక్కడా రిస్క్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే ముందు అనేక దశల్లో ప్రయోగాత్మక ప్రయోగాలను చేపడుతోంది.. ఈ టెస్ట్ లాంచ్ ల ద్వారా వ్యోమగాములు క్షేమంగా తిరిగి రావడానికి ఎలాంటి సమస్యలు రాకుండా.. అలాగే అంతరిక్షంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిసేలా ఈ ప్రయోగాలు దోహదం చేస్తాయి. అసలు ప్రయోగం కంటే ముందు ఇలాంటి టెస్ట్ లాంచ్ లు 50 కి పైగా చేపట్టాల్సి ఉంటాయని ఇస్రో ముందే తెలిపింది.అయితే ఇప్పటికే పలు కీలక టెస్ట్ లాంచ్ లను ఇస్రో ఇప్పటికే పూర్తి చేసింది. కానీ ఇంకా కీలక దశలకు స్పందించిన ప్రయోగాలు ఫిబ్రవరి నుంచి పదికి పైగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టాల్సి ఉందని ఇస్రో వర్గాలు అంటున్నాయి. కానీ అందుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్లానింగ్ ప్రకారం ఇస్రో చేపట్టాల్సిన ప్రయోగాలు వైఫల్యం కావడమే.. ఇస్రో జర్నీలో కీలకమైన అత్యంత నమ్మకమైన రాకెట్ గా పేరొందిన రాకెట్స్ వరుస అపజయాలు.. అవును యోగం చేపడుతుంది అంటే మనకంటే ఎక్కువగా పొరుగు దేశాలే వాటి విజయాన్ని నమ్ముతుంటాయి. అంతగా ఇస్రోకి కలిసొచ్చిన రాకెట్ విఫలం కావడం ఆర్థికంగా జరిగిన నష్టం కంటే సమయం వృథా అవడమే ఇపుడు ఇబ్బందిగా మారింది.ఇటీవల ఇస్రో చేపట్టి విఫలమైన ద్వారా అంతరిక్షంలోకి పంపిన ఇతర దేశాలకు చెందిన 15 ఉపగ్రహాలు వృథా అయ్యాయి. అంటే కమర్షియల్ గా భారత్ పై పెట్టుకున్న నమ్మకాలపై ప్రభావం పడింది.ూూం-జ62 ప్రయోగ వైఫల్యం కావడంతో ఫిబ్రవరి నెలలో జరగాల్సిన గగన్ యాన్ మరో టెస్ట్ లాంచ్ ఆలస్యం అవుతోంది. ఇక కమర్షియల్ గా భారత్ కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా సమయానికి చేపట్టాల్సిన ప్రయోగాలకు ప్రాధాన్యతనివాల్సి ఉంది. దీంతో గగన్ యాన్ ప్రాజెక్టు అనుకున్న సమయానికి జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు పెద్ద అనుమానంగా మారింది.గగన్‌యాన్ ప్రయోగం భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం.

## ఏఐ వినియోగంపై కేంద్రం ఆంక్షలు

కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన కంటెంట్‌కు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను ప్రచురించేటప్పుడు సోషల్ మీడియా వేదికలు తప్పనిసరిగా లేబుల్ (వాటర్ మార్క్) వేయాలని ఆదేశించింది. ఏఐ కంటెంట్‌ను అందరూ సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి మార్క్ చేసి కంటెంట్, మెటా డేటాను తొలగించడం లేదా దానిని కనిపించకుండా చేయడానికి అవకాశం ఉండరాదదని తెలిపింది. చట్టవిరుద్ధమైన, అభ్యంతకరమైన, మోసపూరిత కంటెంట్‌ను నిరోధించేందుకు ఆటోమేటెడ్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సోషల్ మీడియా వేదికలకు సూచించింది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాలు, శిక్షల గురించి యూజర్లకు అవగాహన కల్పించాలని పేర్కొంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకు ఒకసారి హెచ్చరికల సందేశాలు పంపించాలని తేల్చిచెప్పింది.తమ వేదికల్లో ఏఐ క్రియేషన్ లేదా డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించేందుకు కూడా సోషల్ మీడియ ప్లాట్‌మ్‌లకు గడువు విధించింది.

## ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..

**ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు.**



జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మామిడి, నేరేడు..**

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

**ఉసిరి, మారేడు..**

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**పనస, వాక్కాయలు..**

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

## రాంచరణ్ పిల్లల పేర్లు ఇవే

హైదరాబాద్, ఫిబ్రవరి 13: మెగా పవర్ స్టార్ రాంచరణ్, ఉపాసన కొణిదెల దంపతులు ఇటీవల పండంటి కవలలకు జన్మినిచ్చిన సంగతి తెలిసిందే. జనవరి 31న ఉపాసన మగ బిడ్డ, ఆడ బిడ్డలకు జన్మనివ్వడంతో మెగా ఫ్యామిలీలో ఆనందం వెల్లివెరిసింది. ఇక ఈ శుభవార్త విన్న తర్వాత అభిమానులు కూడా సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని అపోలోహాస్పిటల్ వద్దకు వేలాది సంఖ్యలో వచ్చి రామ్ చరణ్- ఉపాసన దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన ఉపాసన తన కవల పిల్లలను ఇంటికి తీసుకొచ్చింది. అలాగే ఇప్పుడు సంప్రదాయంగా నామకరణ మహోత్సవం కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పండితుల సూచలు, సలహాలతో కేవలం కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్- ఉపాసనల కవల పిల్లల పేర్లను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.పిల్లల జాతకం, జన్మనక్షత్రాల ప్రకారం కూతురికి అన్వీరా దేవీ, కుమారుడికి శివరామ్ అని పేర్లు పెట్టినట్లు తెలుస్తుంది. అన్వీరా దేవి అంటే ధైర్యవంతురాలైన అమ్మవారు అని వస్తోంది. అలాగే చిరంజీవి అసలు పేరు లోని శివ, రామ్ చరణ్ పేరులోని రామ్ ను తీసుకుని కుమారుడికి శివ రామ్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం మెగాభిమానులు ఈ పోస్టులను తెగ షేర్ చేస్తున్నారు.

## ఎడిటోరియల్

తెలంగాణలో జిల్లాల పునర్విభజన, ప్రస్తుత జిల్లాల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోబోతోందనే ఉత్కంఠకు సీఎం తెరదించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఏ ఒక్క జిల్లాను కూడా రద్దు చేసే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా రద్దు అవుతుందనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, సెంటిమెంట్లు, ఆయన లక్కీ నంబర్ ఆధారంగానే జిల్లాల విభజన చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ విమర్శిస్తూ వస్తోంది.

## కొత్తజిల్లాల ఆశలపై నీళ్లు




పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా జిల్లాల ఏర్పాటు జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఉన్న జిల్లాలను తొలగించడం కంటే, ఉన్నవాటిని పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న సీఎం, అక్కడి బహిరంగ సభలో జిల్లా ఉనికిపై భరోసా ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని, భూపాలపల్లి ఒక చిన్న కుగ్రామంగా ఉన్న దశ నుంచి నేడు మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రంగా ఎదగడం వెనుక ఎందరో కృషి ఉందని రేవంత్ రెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చడం ద్వారానే ఈ ప్రాంత అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పునాది ఇక్కడే పడిందని, ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని ఆయన ప్రశంసించారు.జిల్లాల పునర్విభజన లేదా మార్పులపై భవిష్యత్తులో ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, అది ఏకపక్షంగా ఉండదని సీఎం తేల్చిచెప్పారు. ప్రజల అభిప్రాయాలను సేకరించిన తర్వాత, అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతే ముందుకెళ్తామని ప్రకటించారు. రహస్య నిర్ణయాలు లేదా రాజకీయ కుట్రలకు తమ ప్రభుత్వంలో తావులేదని ఆయన కుండబద్దలు కొట్టారు.ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొంతమంది కావాలనే జిల్లాల రద్దుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇలాంటి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మెడికల్ బోర్డు విషయంలో కొందరు చేస్తున్న చిల్లర రాజకీయాలను తిప్పికొడతామని, కార్మికుల వల్లే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఆయన కృతజ్ఞత చాటుకున్నారు. అసత్య ప్రచారాలు చేసే వారిని మోకాళ్లపై కూర్చోబెడతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే శక్తులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో జిల్లాల భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధత వీడిపోయింది. పాలనలో పారదర్శకత, ప్రజాస్వామ్యబద్ధమైన చర్చల ద్వారానే ఏ నిర్ణయమైనా ఉంటుందని చెప్పడం ద్వారా ఆయన ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. భూపాలపల్లి జిల్లా ఉనికిపై ఆయన ఇచ్చిన హామీ ఆ ప్రాంత ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది.

## కోట్లు కురిపిస్తున్న మేడారం హుండీలు

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు వచ్చి.. అమ్మవార్లను దర్శించుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఇక మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను హనుమకొండకు తీసుకువచ్చి.. టీటీడీ కల్యాణ మండపంలో గత గురువారం రోజున లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు ప్రారంభించారు. ఇవాళ్టికి గత 5 రోజులుగా హుండీలను లెక్కించే పనిలో దేవాదాయ శాఖ సిబ్బంది తలమునకలై ఉన్నారు. ఇక ఐదోరోజు 163 హుండీలను లెక్కించిన అధికారులు ఇప్పటివరకు వచ్చిన ఆదాయం వివరాలను వెల్లడించారు. ఒక్కరోజే 163 హుండీలను లెక్కించగా.. అందులో మొత్తం రూ.1.12 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు గత 5 రోజుల్లో మొత్తం 788 హుండీలను లెక్కించినట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఇందులో మొత్తంగా ఇప్పటివరకు రూ.11.83 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో మన దేశ కరెన్సీతోపాటు విదేశాలకు చెందిన నోట్లు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 18 దేశాలకు చెందిన నోట్లు వచ్చాయని వెల్లడించారు.మిగిలిన హుండీల లెక్కింపు ప్రక్రియ కూడా ముమ్మరంగా సాగుతోందని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. లెక్కింపు పూర్తి కావడానికి మరో రెండ్రోజుల సమయం పట్టవచ్చని సిబ్బంది అంచనా వేశారు. ఇప్పటివరకు డబ్బులు మాత్రమే లెక్కిస్తుండగా.. ఈ నోట్లు మొత్తం లెక్కించడం పూర్తి అయిన తర్వాత బంగారం, వెండి వస్తువులను వాటి బరువు ఆధారంగా విలువను నిర్ధరించనున్నట్లు వెల్లడించారు.మరోవైపు.. మేడారం మహాజాతరలో ఏర్పాటు చేసిన హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయంలో 33 శాతాన్ని మేడారం పూజారులకు అందించనున్నారు. ఇక గతంలో నిర్వహించిన మహాజాతరలో సుమారు రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే.. ఈసారి భారీగా పెరగనున్నట్లు దేవాదాయ శాఖ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. గతంతో పోల్చితే 3 రెట్లు అధికంగా హుండీ ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

**స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి.**

నీలం సంజీవరెడ్డి, బలరా జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ఢోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ పక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి

అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె అముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ ఆముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది.





## తగలబడిందా... తగలబెట్టేరా

హైదరాబాద్‌లోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు అగ్నికి ఆహుతయినట్లుగా తెలుస్తోంది. సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉదయం వేళ కార్యాలయం పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో, అకస్మాత్తుగా కంప్యూటర్ ల్యాబ్ విభాగం నుంచి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇతర విభాగాలకు వ్యాపించాయి. దట్టమైన పొగలు భవనం మొత్తాన్ని కమ్మేశాయి. ఈ ప్రమాద సమయంలో లోపల ఉన్న ఒక వ్యక్తికి గాయాలు కాగా, వెంటనే అప్రమత్తమైన సహచరులు బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే డీసీపీ శిల్పవల్లి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పే ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ వంటి అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే చోట అగ్నిప్రమాదం జరగడంపై ఆమె అధికారులను ఆరా తీశారు. అసలు మంటలు ఎలా మొదలయ్యాయి? షార్ట్ సర్క్యూట్ కారణమా లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో ప్రాథమిక విచారణ చేపట్టారు.ఈ ప్రమాదంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. కంప్యూటర్ ల్యాబ్‌లో




ఉన్న అనేక కీలకమైన కేసుల డేటా , భౌతిక పత్రాలు కాలి బూడిదయ్యాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పలు నేరాలకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలు, ఫోరెన్సిక్ విశ్లేషణలు ఈ ల్యాబ్‌లోనే ఉన్నాయి. సాక్ష్యాలు బుగ్గిపాలు కావడంతో ఆయా కేసుల విచారణపై ఈ ప్రభావం పడే అవకాశం ఉందని న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ఫోరెన్సిక్ కార్యాలయాల్లో ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు పకడ్బందీగా ఉంటాయి. అలాంటిది కంప్యూటర్ ల్యాబ్‌లోనే మంటలు రావడం, కీలక పత్రాలు ఉన్న చోటే ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా కావాలనే సాక్ష్యాలను రూపుమాపడానికి ఈ పని చేశారా? అనే కుట్ర కోణం పై పోలీసులు దృష్టి సారించారు. ల్యాబ్‌లోని సీసీటీవీ విజువల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు.క్లూస్ టీమ్ , ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. కంప్యూటర్లలోని హార్డ్ డిస్క్‌లు ఎంతవరకు దెబ్బతిన్నాయి, వాటి నుంచి డేటాను రికవరీ చేసే అవకాశం ఉందా అనే దానిపై ఐటీ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ నివేదికలు తారుమారైతే నేరస్తులకు మేలు జరుగుతుందనే కోణంలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.